# శతకం

1. సంఖ్యా నియమాలు, మకుట నియమం, ఛందో నియమం అనేవి ఏ ప్రక్రియ లక్షణాలు?

జ. శతకం

2. నూరు పద్యాలు ఉన్న రచన?

జ. శతకం

3. మకుటం అంటే?

జ. కిరీటం

4. ఏకపద మకుటంగా ఉన్న శతకం?

జ. సుమతీ శతకం

5. సమాసపద మకుటంగా ఉన్న శతకం?

జ. దాశరథీ శతకం

6. ఏకపాద మకుటంగా ఉన్న శతకం?

జ. వేమన శతకం

7. ద్విపాద మకుటంగాఉన్న శతకం?

జ. ఆంధ్ర నాయకశతకం, నారసింహ శతకం

## భక్తి శతకాలు

8. త్రిమూర్తుల్లో బ్రహ్మ గురించి రాసిన ఏకైక శతకం?

జ. శారదాపతి శతకం

9. శారదాపతి శతకం రచించిందెవరు?

జ. జొన్నలగడ్డ శారదాంబ

10. మనసబోధ శతకం రచించిందెవరు?

జ. తాడేపల్లి పానకాల రాయకవి

11. కంచర్ల గోపన్న రచించిన శతకం?

జ. దాశరథీ శతకం

12. దేవకీనందన శతకం రచించిందెవరు?

జ. జన్నయ మంత్రి

13. కుక్కుటేశ్వర శతకాన్ని రచించిందెవరు?

జ. కూచిమంచి తిమ్మన

14. శతక వాఙ్మయ బ్రహ్మగా కీర్తి పొందిన కవి?

జ. పాల్కురికి సోమనాథుడు

15. తెలుగులో సమగ్ర శతక లక్షణాలు ఉన్న ప్రథమాంధ్ర శతకం?

జ. వృషాధిప శతకం

16. తెలుగు వచ్చిన మొట్టమొదటి శతకం?

జ. శివతత్త్వ సారం

17. శివతత్త్వ సారం రచించిందెవరు?

జ. మల్లికార్జున పండితుడు

18. శతక కవిత్రయం అని ఎవర్నంటారు?

జ. 1) మల్లికార్జున పండితుడు 2) పాల్కురికి సోమనాథుడు 3) యథావాక్కుల అన్నమయ్య

19. సర్వేశ్వర శతక కర్త?

జ. యథావాక్కుల అన్నమయ్య

20. నీతి శతకాల్లో మొట్టమొదటగా పేర్కొనే శతకం?

జ. సుమతీ శతకం

21. సుమతీ శతక కర్త?

జ. బద్దెన

22. నీతిశతకమైన భాస్కర శతక కర్త?

జ. మారద వెంకయ్య

23. తెలుగులో మొట్ట మొదట వెలువడిన శృంగార శతకం?

జ. శ్రీవేంకటేశ్వర శతకం(ఇందులో మధుర భక్తి శృంగారం కలదు)

24. తెలుగులో వెలువడిన దూత శతకాల్లో మొదటిది?

జ. ఇందు శతకం

25. తెలుగులో వెలువడిన వ్యాజస్తుతి శతకం?

జ. సింహాద్రి నారసింహా శతకం

26. వ్యాజస్తుతి(స్తుతి + నింద)లో శతకం రాసిన మొదటివాడు?

జ. గోగులపాటి కూర్మనాథుడు

27. ఆంధ్రనాయక శతక కర్త?

జ. కాసుల పురుషోత్తమ కవి

28. తెలుగులో అధిక్షేప శతక కర్తల్లో అగ్రగణ్యుడు?

జ. కవి చౌడప్ప

## ఇతర కవులు- రచనలు(శతకాలు)

29. ఫక్కి అప్పల నరసయ్య రచించిన శతకం?

జ. కుమార శతకం

30. దువ్వూరి రామిరెడ్డి రచించిన శతకం?

జ. మాతృశతకం, మిత్రార్థ శతకం

31. శ్రీశ్రీ రచించిన శతకం?

జ. సిరిసిరిమువ్వ శతకం

32. బోయి భీమన్న రచించిన శతకం?

జ. శ్రీ పిల్లి శతకం

33. త్రిపురనేని రామస్వామి చౌదరి రచించిన శతకం?

జ. కుప్పుస్వామి శతకం

34. గువ్వల చెన్నడు రచించిన శతకం?

జ. గువ్వల చెన్న శతకం

35. మకుటం లేని పద్యాలు ఎవరివి?

జ. భర్తృహరి(సుభాషితాలు)

36. ఏనుగు లక్ష్మణకవి వేటిని అనువదించాడు?

జ. భర్తృహరి సుభాషితాలను

37. నీతి, శృంగార, వైరాగ్య, భాగాలు ఎందులో ఉన్నాయి?

జ. సుభాషిత త్రిశతిలో

38. ఆంధ్ర శతక సాహిత్య వికాసం అనే పరిశోధన గ్రంథం ఎవరిది?

జ. డా. కె. గోపాల కృష్ణారావు

39. ప్రకీర్ణ శతకంలో అగ్రగణ్యమైంది?

జ. వేమన శతకం